నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 17 మార్చి 2025 పేజీలు 8

# విద్యార్థులూ..ఆల్ ద బెస్ట్

■ జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా




**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** విద్యార్థులూ..ఆల్ ద బెస్ట్ అని పదవ తర గతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ ఉజ్వల భవిష్యత్తుకు మొదటి మెట్టు ఈ పదవ తరగతి.. ఖచ్చితంగా పాస్ అవుతాం అని పాజిటివ్ థింకింగ్ తో పరీక్షలు రాయండని సూచించారు. ఎలాంటి ఒత్తిడికి గురి కావొద్దన్నారు. భయం వద్దు..ఆందోళన చెందవద్దు.. ప్రశాంతంగా పరీక్షలు రాయండి.. లక్ష్యాన్ని చేరుకోవాలన్న పట్టుదలతో విజయం సాధించండన్నారు. మీరందరూ ఈ పరీక్షల్లో పాస్ అవుతారని నమ్మకం నాకుంది అన్నారు. మీరు కూడా నమ్మండి.. పరీక్షలు చక్కగా రాయండి.. మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నా..నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నా.. మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు" అని జిల్లా కలెక్టర్ పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ విషెస్ తెలిపారు.

## తాగునీటి సమస్య.. పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

- జడ్పీ సమావేశంలో గళం విప్పిన ప్రజాప్రతినిధులు
- కృష్ణానది నీటిని మళ్లించడంలో ఇరిగేషన్ అధికారులు విఫలమయ్యారన్న జడ్పీ చైర్మెన్
- వనరులున్న మేరకు నీటిని నింపామన్న నంద్యాల జిల్లా కలెక్టర్
- తాగునీటి సమస్య రాకుండా చూడాలన్న మంత్రి టీ.జి.భరత్
- ఉపాధి హామీపై చర్చించని జడ్పీ సమావేశం

**కర్నూలు, మేజర్న్యూస్బ్యూరో :** కర్నూలు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో తాగునీటి సమస్య తలెత్తుతోందని, గుక్కెడు నీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారని, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి తన నియోజకవర్గంలోని 6 మండలాల్లో తీవ్ర మంచినీటి సమస్య ఉందన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి నివారణకు ఏ మేరకు నిధులు వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కల్లూరు మండలంలో మంచినీటి ఎద్దడి ఎదుర్కొంటున్న గ్రామాలు అనేకం ఉన్నాయని, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ జిల్లా పశ్చిమ ప్రాంతంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని, గత సమావేశంలోనూ ఈ విషయాన్ని తాను ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కోడుమూరు, ఆలూరు నియోజకవర్గాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ఎంపి నిధుల నుండి 60 లక్షల రూపాయలు ఇచ్చానని ఆయన చెప్పారు. ఆదోని, కౌతాళం, కోసిగి మండలాల్లోనూ తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప జడ్పీ సమావేశంలో ప్రస్తావించారు. సభ్యులంతా కర్నూలు జిల్లా పశ్చిమ భాగంలో నెలకొన్న మంచినీటి ఎద్దడిని ప్రస్తావించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

2లో



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌భాషా



మాట్లాడుతున్న నంద్యాల కలెక్టర్



మాట్లాడుతున్న మంత్రి

## పొట్టి శ్రీరాములుకి భారతరత్న వచ్చేందుకు కృషి చేసా

■ రాష్ట్ర మంత్రి టీజీ భరత్



**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న వచ్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములుకు జయంతి సందర్భంగా నగరంలోని చిల్డ్రన్స్ పార్క్‌లోని ఆయన విగ్రహానికి మంత్రి టీజీ భరత్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగు ప్రజలందరు నిత్యం స్మరించుకోదగిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగు ప్రజలందరు కలిసి ఉండాలని ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆయన జీవితం త్యాగం చేశారన్నారు. పొట్టి శ్రీరాములుకు భారతరత్న వచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ చెప్పారు. ప్రజల విన్నపాన్ని సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

7లో

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

- 172 పరీక్షా కేంద్రాలలో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- జిల్లావ్యాప్తంగా పరీక్షకు హాజరుకానున్న 40,776 మంది విద్యార్థులు

మిగతా 2లో



### ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన

## మహాపురుషుడు పొట్టి శ్రీరాములు

**నంద్యాల కల్చరల్,మేజర్న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ గేట్‌లో ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని తరువాత 1941-42లో సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొనడం వల్ల మూడుసార్లు జైలుశిక్ష అనుభవించాడన్నారు, ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించి అమరజీవియై మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.



మిగతా 2లో

అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

సూర్య



## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



కో కన్వీనర్ ఆనంద్

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండలంలో వైకాపా బలోపేతానికి నా శక్తి మేరకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కో కన్వీనర్ పొట్లపాడు ఆనంద్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షిలు నాపై నమ్మకంతో నన్ను మండల కో కన్వీనర్‌గా ఏక గ్రీవంగా ఎన్నుకోడంతో ముందుగా వారికి మరియు మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ మండలంలో వైకాపా బలోపేతంతో పాటు రానున్న స్థానిక ఎన్నికలలో వైకాపా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు.అలాగే మండలంలో జరగబోయే పార్టీ కార్యక్రమాల గురించి మండల పెద్దలతో చర్చించి ముందుకెళతానని తెలిపారు.

## ఆర్డీయస్ కుడికాలువ పనులు చేపట్టండి

– రైతులకు సాగనీరు అందించాలి

**కోసిగి మేజర్ న్యూస్:** తుంగభద్రనదిపై రాజోళిఆనకట్టపై కుడికాలువ పనులు చేపట్టాలని సిపిఎం పార్టీ నాయకులు రాముడు, వీరేష్ కోరారు. ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్యయాత్ర చిర్తనకల్లు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో వారు మాట్లాడుతూ ముగులదొడ్డి చెరువు ఉన్నా.. తమకు సాగునీరు అందడం లేదన్నారు. దీనితో వర్షంపైనే ఆధారపడి పంటలు పండించాలన్నారు. వర్షాకాలం పూర్తయిన వెంటనే వలసబాట పడుతున్నామన్నారు. ఆర్డీయస్ కుడికాలువ పనులు కొంతవరకు సాగునీరు అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఆర్డీయస్ కుడికాలువ పనులు చేపట్టాలని అలాగే సిసిరోడ్లు, డ్రైనేజి పనులు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగిరెడ్డి, ఆంజినేయులు, ఈరన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.

## 'టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్'

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు



**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'ఎలాంటి భయము, ఒత్తిడి లేకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని పరీక్షలను బాగా రాయండి.. ఆల్ ది బెస్ట్..' అంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. నేటి (సోమవారం) నుంచి ప్రారంభమవుతున్న పదో తరగతి పరీక్షలలో విజ యం వైపు సాగిపోవడమే విద్యార్థుల లక్ష్యం కావాలి.. అం దుకు ఈ పరీక్షలే మార్గం కావాలని ఆయన అభిలాషించారు.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** జిల్లావ్యాప్తంగా 172 పరీక్షా కేంద్రాల్లో నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలకు హాజరయ్యే ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా తమ పాఠశాల దుస్తులను ధరించి పరీక్షా కేంద్రంలోకి రాకూడదని నిబంధనలు విధించారు. ఎండ వేడి కారణంగా పరీక్షా కేంద్రంలో ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు ఉంటుందని జిల్లా విద్యా శాఖ అధికారి ఇప్పటికే స్పష్టం చేశారు. 172పరీక్ష కేంద్రాలకు సంబంధించి డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లతో పాటు చీఫ్ సూపరింటెండెంట్‌లను ఇప్పటికే నియమించారు. జిల్లావ్యాప్తంగా ఆరు పాఠశాలలు సమస్యాత్మకంగా ఉన్నాయని అధికారులు ఇప్పటికే తెలిపారు. విధి నిర్వహణలో ఏ చిన్న పొరపాటు చోటు చేసుకున్నా సంబంధిత వారిపై సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. 1840మంది ఇన్విజిలేటర్లు తమ విధులను నిర్వహించనున్నారు. 7ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను సైతం ఇప్పటికే ఏర్పాటు చేశారు.

## ఆంధ్రరాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు

ఆంధ్రులకుభాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయ్యారు.మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. ఉద్యమ ఫలితంగా 1953 నవంబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగిందని ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సుధీంద్ర తీర్థుల ఆరాధన



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** కర్ణాటకలోని నవబృందావనంలో శ్రీ సుధీంద్రతీర్థుల ఆరాధన రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ బ్రహ్మ, కారచిత మూలదేవర పూజలు అస్తోదక, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేశారు. ఈ వ్యాసరాజ మూసిలో వ్యాసరాజ మూసిని భక్తులు దర్శించుకున్నారు. వ్యాసరాజ మఠంలో శ్రీ విద్యా శీర్ష తీర్థులు శ్రీ పాదరాజ మఠంలోని సుజయనిధి తీర్థ స్వామిజీతోపాటు శ్రీ ప్రాణదేవుడికి ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు.

# తాగునీటి సమస్య పరిష్కరించండి : మంత్రి టి.జి.భరత్





(మొదటిపేజి తరువాయి..)

కర్నూలు పార్లమెంట్ సభ్యుడు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ జిల్లా పశ్చిమ ప్రాంతంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని, గత సమావేశంలోనూ ఈ విషయాన్ని తాను ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కోడుమూరు, ఆలూరు నియోజకవర్గాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ఎంపి నిధుల నుండి 60 లక్షల రూపాయలు ఇచ్చానని ఆయన చెప్పారు. ఆదోని, కౌతాళం, కోసిగి మండలాల్లోనూ తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప జడ్పీ సమావేశంలో ప్రస్తావించారు. సభ్యులంతా కర్నూలు జిల్లా పశ్చిమ భాగంలో నెలకొన్న మంచినీటి ఎద్దడిని ప్రస్తావించి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ పాపిరెడ్డి అధ్యక్షతన జరిగింది. పాపిరెడ్డికి ఈ సమావేశంలో చేదు అనుభవం ఎదురైంది. కృష్ణానదికి భారీగా నీరు వచ్చినా ఇరిగేషన్ అధికారులు అవసరమైన నీరు మళ్లించుకోలేకపోయారని, ఇరిగేషన్ శాఖ ఫెయిల్ అయ్యిందంటూ ఛైర్మన్ చేసిన వ్యాఖ్యలకు ఇరిగేషన్ అధికారులు స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గోరుకల్లు, అవుకు, వెలుగోడు రిజర్వాయర్లన్నీ నింపి గండికోటకు నీరు మళ్లించామని నిరుడు 4,500 ఎకరాలకు సాగునీరు ఇస్తే ఈ ఏడాది 2.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని జడ్పీ ఛైర్మన్‌కు గట్టిగానే సమాధానం ఇవ్వడం చర్చనీయాంశమైంది.

**మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూడండి : మంత్రి టి.జి.భరత్**

సమావేశానికి హాజరైన మంత్రి టి.జి.భరత్ ఎక్కడా మంచినీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి అవసరమైన నిధులు ఇప్పిస్తామని, సమస్య ఎక్కడుందో తెలుసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని ఆయన సూచించారు. వేసవిలో పనులు దొరకక పెద్ద ఎత్తున వలసలు వెళ్లే పరిస్థితి కనిపిస్తున్నా ఉపాధి హామీ పథకంపై కనీసం చర్చ కూడా జరగకపోవడం ప్రజాసమస్యలపై ప్రజాప్రతినిధులకెంత శ్రద్ధ ఉందన్నది స్పష్టమైంది. మరోవైపు సమావేశానికి ఎమ్మెల్యేలు చాలా మంది గైర్హాజరవగా, హాజరైన ప్రజాప్రతినిధులు కూడా కొద్ది సేపే సభలో ఉండి వెళ్లిపోయారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న 60కి పైగా ఓవర్‌హెడ్ ట్యాంకులలకు లీకేజీలు ఉన్నాయని తెలుస్తోంది, వాటిని పరిశీలించారా? అని గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రశ్నించారు. తనిఖీ చేయకపోతే చాలా సమస్య అవుతుందని, పరిశీలించి నివేదికలు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

**పశ్చిమ ప్రాంతంలో తాగునీటి ఎద్దడి : కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఉందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కోడుమూరు, ఆలూరు నియోజకవర్గాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి ఎంపి నిధులు కేటాయించామన్నారు. అలారుదిన్నె బ్రిడ్జి వద్ద హెచ్ఎన్ఎస్ఎస్ నుండి మూడు టిఎంసిల నీటిని మళ్లిస్తే హట్టేకల్, పుష్కాలదొడ్డి, బిల్లేకల్లు గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. జీడీపీకి 2 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా కోడుమూరుకు మంచినీటి ఎద్దడి తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి ఒకసారి మంచినీరు ఇస్తున్నారన్నారు. మంత్రాలయంలో కూడా మంచినీటి సమస్య ఉందన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గుండ్రేవుల అంశాన్ని అసెంబ్లీలో చర్చకు తీసుకువచ్చారని, అలాగే వేదవతి గురించి కూడా అక్కడ చర్చ జరగాలన్నారు.

**నీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయితీ నిధులు వాడుకోండి : పాపిరెడ్డి** గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరించుకునేందుకు గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలన్నారు. అవసరమైతే జడ్పీ నిధులను కూడా కేటాయిస్తామన్నారు. అంతకు మించిన సమస్య ఉంటే మంత్రి, కలెక్టర్ల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

**కేంద్ర ప్రభుత్వం దృష్టికి మిర్చి మద్దతు ధర : కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా** మిర్చికి మద్దతు ధర అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందని, రాష్ట్ర స్థాయిలో ఈ అంశంపై తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. కందులను ఆదోని సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్‌కు తీసుకెళ్లిన తర్వాత తిప్పి పంపిస్తున్నారన్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి ప్రస్తావించిన అంశంపై స్పందిస్తూ గోడౌన్‌కు రాకముందే కందుల నాణ్యతను పరిశీలించాలని మార్క్‌ఫెడ్ డిఎంను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయానికి అవసరమైన ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని వ్యవసాయశాఖను ఆదేశించారు. జొన్నగిరి గ్రామంలో చేపల చెరువులో నీరు కలుషితమై చేపలన్నీ చనిపోయాయంటూ తుగ్గలి జడ్పీటీసీ ప్రస్తావించిన అంశంపై స్పందిస్తూ చెరువు నీటికి పరీక్షలు చేయించి తగిన చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. తుంగభద్ర బోర్డు అధికారులు కూడా జడ్పీ సమావేశానికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**కల్లూరు మండలంలో తాగునీటి సమస్యను పరిష్కరించండి : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత**

కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని పైప్‌లైన్ ఏర్పాటు చేయాలన్నారు.ఉలిందకొండ, తడకనపల్లె, పర్ల, నెరవాడ, ఏ.గోకులపాడు గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, నీటిని రవాణా చేయాలన్నారు. ఓర్వకల్లు మండలం తిప్పాయపల్లె గ్రామంలోనూ మంచినీటి సమస్య ఉందన్నారు. సోమయాజులపల్లె, కొమరోలు, శకునాల గ్రామాలకు కూడా మంచినీటి సమస్య ఉందాన్నారు.

**ఆలూరు అంతటా తీవ్ర నీటి ఎద్దడి : ఎమ్మెల్యే విరూపాక్షి**

ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల్లో తీవ్రమైన నీటి సమస్య ఉందన్నారు. చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా చేయాలని, ఇది తక్కువ ఖర్చుతోనే అయిపోతుందని సూచించారు. హోళగుంద మండలంలోని గజ్జెహల్లి గ్రామానికి మరోనెలరోజులకు సరిపోయేంత నీరు మాత్రమే ఉందని, తర్వాత చాలా సమస్య ఎదురువుతుందని హెచ్చరించారు. సమ్మతగేరి ఎస్ఎస్ ట్యాంక్ శిథిలావస్థలో ఉందన్నారు. దేవనకొండ మండలం కొత్తపల్లి నుండి కొల్లాపురానికి తాగునీటి పైపులైన్ వేయించాలన్నారు.

**నంద్యాల జిల్లాకు కృష్ణానది జలాలు మళ్లించాం ; కలెక్టర్ గణియా రాజకుమారి** కృష్ణానది నుండి అవుకు, వెలుగోడు, గోరుకల్లు రిజర్వాయర్లను నింపామని చెప్పారు. గండికోట రిజర్వాయర్‌కు కూడా నీటిని మళ్లించామన్నారు. కృష్ణానది జలాలను ఆయా రిజర్వాయర్లకు ఈ ఏడాది ఎక్కువగా నీటిని మళ్ళించామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.





# హొళగుందలో చలివేంద్రన్ని ప్రారంభించిన ఎస్ఐ




**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుందలోని వాల్మీకి సర్కిల్ వద్ద టీడీపీ ఇన్‌చార్జీ వీరభద్రగౌడ, డిస్ట్రిబ్యూ టరీ కమిటి ఛైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసా ద్రావు సౌజన్యంతో బహుజన టైమ్స్ ఎండి దుర్గాప్ర సాద్ ఏర్పాటు చేసిన చలివేంద్రన్ని ఎస్ఐ బాలన రసింహులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతు వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నాయని ప్రజల దహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి పని అన్నారు. చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిక్కిలినేని శ్రీనివాసరావు,పంపనగౌడ,పంపాపతి, ఎర్రిస్వామి,దిడ్డి వెంకటేశ్, విజయ్, ఆదామ్,తోక వెంకటేశ్ పాల్గోన్నారు. ఆదేవిధంగా స్థానికంలో చిన్నహ్యాట గ్రామానికి చెందిన దివంగత ప్రధానో పాధ్యాయుడు బీరప్ప జ్ఞాపకార్థకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో చిన్నహ్యాట శేషగిరి,పెద్దహ్యాట మల్లయ్య, శేషప్ప,ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్, కురువ సంఘం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఉత్సాహపరిచేందుకు పోటీలు



**వృషభాలకు బండలాగుడు ప్రారంభించిన టీటీడీ బోర్డు మెంబెర్ మల్లెల రాజశేఖర్, టిడిపి యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్**



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రైతులను ఉత్సాహపరిచేందుకు వృషభలకు బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని టిటిడి బోర్డు మెంబర్ టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు , టిటిడి యువ నాయకులు ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మండల పరిధిలోని కాల్వ గ్రామంలో హజరత్ సయ్యద్ మహమ్మద్ షా ఖాద్రి ఉర్సు సందర్భంగా వృషభాలకు ఆరుపళ్ల విభాగం పాల రాతి బండలాగుడు పోటీలు ఆదివారం రజాక్ బాషా,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ నంద్యాల జిల్లా మంత్రి ఫరూక్ కుమారుడు ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి ,పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం సర్పంచ్ వెంకటకృష్ణ %డ% మరియు ఎమ్మిగనూరు మండలం లక్ష్మీ నరసింహ ఉమ్మడి జత 42 35 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతి సొంతం చేసుకున్నాయి ,నాగర్ కర్నూల్ కు చెందిన రాయవరం అక్షర రెడ్డి వృషభలు 4,103 అడుగుల దూరాన్ని లాగి రెండవ బహుమతి గెలుచుకున్నాయి. నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల నారాయణరెడ్డి వృషభలు 3895 అడుగుల దూరాన్ని లాగే మూడవ మూడో బహుమతి గెలుచుకున్నాయి. కర్నూలు జిల్లాబి తాంద్రపాడు కు చెందిన వరలక్ష్మి వృషబాలు 3870 అడుగుల దూరాన్ని లాగే నాలుగో స్థానంలో నిలిచాయి,నాగర్ కర్నూల్ జిల్లా రాయవరం ధనుష్ రెడ్డి కి చెందిన వృషభవాలు 3856 అడుగుల దూరాన్ని లాగి 5వ స్థానంలో నిలిచాయి. నంద్యాల జిల్లా చిన్న కనల చెన్నారెడ్డి మరియు, నంద్యాల జిల్లా కోట కందుకూరు నరసింహారెడ్డి వృషభలు 3256 అడుగులు సమాన దూరాన్ని లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. గెలుపొందిన వృషభాల యజమానులకు దాతల చేతుల మీదుగా నాయకులు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షాహిద్దీన్, సయ్యద్ కమ్మర్ శేకద్రి, కొత్తమిద్ద వలి, యు మాసుమ, కొత్తమిద్దె హుస్సేన్ సాబ్, ఉలిందకొండ బషీర్, కమల్ ఖాదర్, కోల్ కర్ హుస్సేన్, తెలుగు యువత అధ్యక్షులు రాము , ఓర్వకల్లు రసూల్ తదితరులు పాల్గొన్నారు

## పది పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ

**పాములపాడు మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలు 17 నుండి ప్రా రంభం కానున్నాయి ఈనెల 31 వరకు ఇవి జరుగుతాయి దీనికి సం బంధించి పాములపాడు మండల కేంద్రంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఉదయం9:30 మధ్యాహ్నం 12:45 వర కు సమయం ఉంటుందని ఏపీ మోడల్ స్కూల్ లో 230, ఏఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ లో200,విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో వెలుతురు ఉండడానికి విద్యుత్ దీపాల ఏర్పాటు, త్రాగునీరు, మెడికల్ కిట్లతో ఏఎన్ఎంలు ఉంటారని తెలిపారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాములపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని గుండాలనట్టు ప్రభు త్వ స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న బాలుడు అ మూల్య రాజు(14) శనివా రం స్కూల్ ముగిసిన తర్వా త ఈతకి వెళ్లి నీటిలో ము నిగి మృతి చెందిన సం ఘటన చోటుచేసుకుంది విషయం తెలుసుకున్న సిం గపూరు టేకూరి నాగేశ్వరా వు వెంటనే స్పందించి తన తల్లి వెంపెంట మాజీ సర్పంచ్ రామ సుబ్బమ్మ ద్వారా బాలుడికి నివాళులు అర్పించి,కుటుంబానికి ఆర్థిక సహాయం 5000/- రూ పాయలు అందించారు. ఇలాంటి ఘటన జరగకుండా విద్యార్థులకు పా ఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించా లన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్,నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ) ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివ కుమార్,సోమని నాయక్ హరిక్రిష్ణ నాయక్,అబ్రహం,స్వాములు,రాము నాయక్,రాధ కృష్ణ, భాస్కర్,నెత్తికొ ప్పుల రత్నాకర్,వేమారెడ్డి,జనసేన శే షు,బోనపల్లె వినయ్,బొమ్మ రాజే ష్,యువరాజు, నెత్తికొప్పుల సంపత్, విశ్వనాధం, తదితరులు పాల్గొన్నారు.

## హులికన్వి ప్రాజెక్టులో వ్యక్తి గల్లంతు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని హులికన్వి గ్రామానికి చెందిన గొర్రెల నాగేంద్ర వయస్సు (60)అనే వ్యక్తి హులికన్వి ప్రాజెక్టులో శనివారం గల్లంతు అయినట్లు తెలుస్తోంది. అలాగే హులికన్వి గ్రామానికి చెందిన నాగేంద్ర తోపాటు మరో6 మందివ్యక్తులు కలసి హులికన్వి ప్రాజెక్టులో చేపలు పట్టడానికి బయలు దేరి వెళ్లినట్లు సమాచారం. అయితే నాగేంద్ర ప్రాజెక్టులోని తోట్టిని తెచ్చేందుకు ప్రాజెక్టులోకి దిగినట్లు సమాచారం. అయితే ప్రమాదవ శాత్తు నాగేంద్ర నీటి లో గల్లంతు అయినట్లు తెలుస్తోంది. నాగేంద్ర కోసం గ్రామ ఆస్తులు. పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## రేషన్ కార్డుదారులు ఈకేవైసి నమోదు తప్పనిసరి.!

**-ఇంచార్జి తహశీల్దారు పురుషోత్తమ్ముడు.**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** రేషన్ కార్డుదారులు ఈకేవైసి నమోదు తప్పనిసరి చేయాలనీ ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి అయన మాట్లాడుతూ మండల పరిధిలోని రేషన్ కార్డుదారులు తమ పరిధిలోని రేషన్ దుకాణదారుడు లేక సంబంధిత గ్రామ విఆర్ఓ ద్వారా ఈకేవైసి నమోదు చేసుకువాలని సూచించారు. లేని యడల వచ్చే నేలనుండి ప్రభుత్వం పౌరసరఫరా శాఖ నుండి అందించే సరుకులు రేషన్ బియ్యం,కందిపప్పు, రాగులు,చక్కెర,జొన్నలు, తదితర సరుకులు కోల్పోయే ప్రమాదం ఉంటుందని దీనిని ప్రజలు, రేషన్ కార్డుదారులు గమనించుకోవాలని, వీలైనంత త్వరగా ఈకేవైసి నమోదు చేసుకోవాలని ఇంచార్జి తహశీల్దార్ పురుషోత్తమ్ముడు తెలిపారు.

## గ్రంధాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి



**పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారిణీ, చిన్నారులు**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను పట్టణంలోని స్థానిక గ్రంధాలయం నందు గ్రంధాలయ అధికారిణీ కవితభాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించు కున్నా రు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి16వ తేదిన జన్మించారని, మహాత్మగాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్దరణ అనే ఆశయాలను చిన్ననాటి నుండే నర, నరాల్లో ఎక్కించుకొని దేశభక్తితో స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. అదే స్పూర్తితో ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు కొరకు 58రోజులు ఆయన ఆమరణ నిరాహారదీక్ష చేసి అమరుడు అయ్యాడని, ఆయన చేసిన ప్రాణత్యాగ ఫలితమే నేడు ఆంధ్రరాష్ట్ర ఆవతరణ జరిగిందని, తెలుగు ప్రజలు ఆయనకు ఎంతో రుణపడి ఉన్నారని, ఆయన ఇచ్చిన స్పూర్తితో నేటి యువతరం దేశానికి, కుటుంబానికి ఉపయోగపడేలా ఎదగాలని కోరారు.

## ప్రజాసమస్యల పై పోరాటాలకు సిద్ధం కావాలి..

**డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న**




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యల పైపోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న. సిపిఎం మండల కన్వీనర్ తిక్కన్న పిలుపునిచ్చారు. పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలో ఆదివారం సిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా చైతన్య యాత్ర చిన్నతుంభళం, బాపురం, కల్లుకుంట. గ్రామాల్లో జరిగింది. ఈ యాత్ర లో బాగంగా గ్రామాల్లో పలు కాలనీల్లో సిపిఎం నాయకులు పర్యటించి ప్రజలతో మాట్లాడి ప్రజాసమస్యలు తెలుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో సరైన రోడ్లు డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదని వారు విమర్శించారు. తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారన్నారు. ప్రజాసమస్యలపై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పోరాటాల తోనే సమస్యలు పరిష్కార మవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమంతు, దేవదాసు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘన నివాళి




**చాగలమర్రి: మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణాలు అర్పించిన మహానాయకుడు అమరజీవి పొట్టి శ్రీరాములు గారు. ఆయన త్యాగ ఫలితంగా మొదటి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు జరిగింది. ఆ మహనీయుని స్పూర్తితో రాష్ట్ర అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వా మ్యులు కావాలని కోరుకుంటూ, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాము. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య అధ్యక్షులు లక్ష్మణ బాబు కూరపాటి రామకృష్ణ లక్ష్మణ ప్రసాద్ రావు, బచ్చు సుబ్రహ్మణ్యం, ఐడియా బాబు తదితరులు పాల్గొన్నారు

# శిథిలావ్యస్థలో.. అంగన్వాడీ సెంటర్

● కే.సింగవరంలో దయనీయా స్థితిలో అంగన్వాడీ సెంటర్లు ● ఉన్నది రెండు సెంటర్లు.. ఒక్కేచోట పురాతన స్కూల్ బిల్డింగులో నిర్వహణ ● భయందోళనలో 65 మంది పిల్లల భవిష్యత్తు..

సి.బెళగల్ మేజర్ న్యూస్ :

సి.బెళగల్ మండలం కే. సింగవరం గ్రామంలో అంగన్వాడీ సెంటర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్లుకు సొంత భవనాలు లేక పురాతన స్కూల్ భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ భవనం పురాతన భవనం గతంలో గ్రామం మొత్తం భారీ వరదలు సభవించిన సమయంలో గ్రామం పూర్తిగా వరద నీటిలో మునిగి అనేక ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంబవించింది. అదే సమయంలో ఈ భవనంకూడా వరద నీటితో మునిగి ఇప్పటికి నీటి నెమ్ముతో పై కప్పు పెచ్చు లూడిన ఆనవాలు కనిపిస్తున్నాయి.పురాతన భవనం కావడంతో ఎప్పుడు ఏమి విపత్తు సంభావిస్తుందోనని అంగన్వాడీ సిబ్బంది, 65మంది పిల్లలు భయంతో కాలం నెట్టుకొస్తున్నారు. ఎస్సి కాలనీలో గత పది పదిహేను సంవత్సరాల క్రితం నూతన భవనం నిర్మించి మధ్యలో ఆపేశారు. నిర్మాణం మధ్యలో ఎందుకు ఆగిందో సంబంధిత శిశు సంక్షేమ అధికారులు, మండల అధికారులకు తెలిసుండాలి. ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు. కానీ గ్రామంలో అంగన్వాడీ సెంటర్ల దుస్థితి మారడం లేదు. ఇప్పటికైనా 65మంది పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ప్రమాదం జరకమునుపే వారి ప్రాణాలకు రక్షణ, భవిష్యత్తు కోసం నూతన అంగన్వాడీ భావన నిర్మాణాలు చేపట్టాలని, లేదా అద్దె భవనాలు ఏర్పాటు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు. **రోజుకోయుగంలా గడుతున్నాము రేణుక :** రోజుకో యుగంలా గడుతున్నామని, ఇదే సమస్యను మండల అధికారులకు పలు మార్లు విన్నవించు కున్నామని అయినా ఫలితం లేదని తెలిపారు. ఇప్పటికైనా 65మంది పసి పిల్లల ప్రాణాలకు భద్ర దృష్ట్యా నూతన భవనాలు నిర్మిచాలని లేదా అద్దె భవనాలను సూచించాలని అంగన్వాడీ -02 టీచర్ రేణుక కోరారు.



అంగన్వాడీ-02 టీచర్ రేణుక



అంగన్వాడీ సెంటర్లో పిల్లలు.



పై కప్పు పెచ్చులుడుతున్న దృశ్యం

ప్రారంభానికి నోచుకోని అంగన్వాడీ నూతన భవనం

## చేతిపంపు బోరు వద్ద అపరిశుభ్రత



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానికపశువైద్యశాల అవరణంలో ఉన్న హ్యాండిల్ చేతి పంపు బోరు చుట్టూ పూర్తిగాఅపరిశుభ్రత నెలకొంది.అయితే పశువైద్యశాల పక్కనేమండలపరిషత్ (మైయిన్) ప్రాథమిక పాఠశాల. అంగన్వాడీ కేంద్రం ఉంది. పాఠశాలలో చదువుతున్న కొందరు విద్యార్థులు మలవిసర్జనం చేయడం చేతిపంపు బోర్ వద్దకు వచ్చిప్రతి నిత్యం ఎవరో ఒకరు వచ్చి ముడ్డి కడుక్కొవడం జరుగుతుంది. మద్యాహ్నం భోజనం సమయంలో విద్యార్థులు ఈ చేతి పంపు బోరు నీరును తాగుతున్నారు అంతేకాకుండా మంచినీటి చేతి పంపు బోరు చుట్టూ చెత్త చేదారంతో నిండి ఉంటుంది. అలాగే ప్రతి రోజు పశువైద్య శాలకు చికిత్స కోసం తీసుకోచ్చే పశువులు అక్కడే పెంట వేయడం. పశువులకు వేసే సూదులు. డస్ట్ వేయడం వలన ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది అయునపశువైద్యాధికారి కాని సిబ్బంది కాని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అలాగే స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్రం కార్యక్రమంలో మాత్రం అధికారులు.. ప్రజాప్రతినిధులు పాల్గొని అలా అలా రోడ్లు ఊడ్చి వెళ్లి పోతున్నారే తప్ప అసలైన పారిశుధ్యం ఉన్న చోట్ల మాత్రం పట్టించు కోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్త మవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చేతిపంపు. ఓహెచ్ఆర్ ట్యాంకులు. ప్రధాన రోడ్ల వెంబడి. ప్రభుత్వా కార్యాలయాల్లో చుట్టూ ప్రక్కల ఉన్న చోట్ల స్వర్ణంద్రస్వచ్ఛతహిసేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వాసవి జాగృతి క్లబ్ సేవలు అభినందనీయం

**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** వాసవి జాగృతి క్లబ్ సేవలు అభినందనీయమని టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఆదివారం వాసవి జాగృతి క్లబ్ నవనంది, నూనెపల్లె పొట్టి శ్రీరాములు క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిధులుగా ఎన్ఎండి ఫిరోజ్, జాగృతి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ తిరువీధి వేణుగోపాల్ హాజరయ్యారు. నంద్యాల భరతమాత ఆలయ ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాగృతి క్లబ్ నవనంది ఉమ్మడి జిల్లాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా చేతుల మీదుగా నూతన చార్టర్ అధ్యక్షులుగా కూరాకు శ్రీనివాస్ దత్తాత్రేయ, కార్యదర్శిగా ఒళ్లంకొండ సుబ్రమణ్యం, కోశాధికారిగా ఎలిశెట్టి తేజ, కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. ఫిరోజ్, వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం వ్యాపార అభివృద్ధి, ఉచిత వివాహాలు, వడ్డీ లేని రుణాలు, తదితర అంశాలు అన్నారు. అనంతరం ముఖ్య అతిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోశాధికారి సుంకు చంద్రశేఖర్ గుప్తా, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు ఖండే శ్యామ్‌సుందర్ లాల్, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ మురళీ మోహన్, సెక్రటరీ శ్రీనివాస్, భవనాశి నాగమహేష్, పబ్బతి వేణు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ముఖ్య అతిధులను సన్మానిస్తున్న దృశ్యం

## మహిళలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ముఖ్యం డాక్టర్ శంకర్ శర్మ

**కర్నూలు రూరల్,మేజర్న్యూస్ :** మహిళలకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ముఖ్యమని డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. ఆదివారం కర్నూలు కరాటే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో బాలశివ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు కరాటే బెల్టులు,సర్టిఫికేట్లు,టోపీలు అందచేశారు. అనంతరం డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ వేసవికాలంలో కర్నూలులో ఎక్కువగా ఎండలు ఉన్నందున చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మహిళల ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అందువల్ల ప్రతిఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. మార్షల్ ఆర్ట్స్‌లో యోగా, ధ్యానం ఉండడం ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు రాఘువేంద్ర పాల్గొన్నారు.



## రూ.32లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేసిన ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమి నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో రూ. 32లక్షల 25వేల 538లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఎక్కువ ప్రమాదాలు అనారోగ్య కారణాలతో వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా లేదా ఆరోగ్యపరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావాల్సిన డబ్బులు లేకపోవడం, వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు మంత్రి ఫరూక్‌కు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదనను విని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారన్నారు. 29మంది బాధిత కుటుంబ సభ్యులకు వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్‌ను చెక్కుల రూపంలో అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే రూ. 76లక్షల 91వేల 290లు సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్న్యూస్ :** కల్లూరు అర్బన్ 32వ వార్డు పరిధిలో శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థానం నందు ఆలయ ధ్వజస్థంభ పునఃప్రతిష్ట ,పూర్వక నవగ్రహ ప్రతిష్ట, కుమారస్వామి ప్రతిష్ట, దత్తాత్రేయ స్వామి ప్రతిష్టల మహోత్సవ కార్యక్రమానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఆలయ నిర్వాహకులు, అర్చకులు,నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ పూజల్లో 32వ వార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నూతన కమిటి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీరంగనాధ స్వామి తిరుణాల ఘనంగా నిర్వహిస్తాం

- పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి చైర్మెన్ నారాయణ రెడ్డి
- ఏప్రిల్ 6 నుంచి 15వ తేదీ వరకు శ్రీ లక్ష్మీరంగనాధ స్వామి బ్రహ్మోత్సవాలు
- ఆలయ కమిటి ఎన్నిక కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** నూతనంగా ఎన్నికైన కమిటి ఆధ్వర్యంలో తర్తూరు శ్రీ లక్ష్మీరంగనాధ స్వామి తిరుణాల, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తర్తూరు గ్రామంలో ఏప్రిల్ మాసంలో జరిగే శ్రీ లక్ష్మీరంగనాధ బ్రహ్మోత్సవాలు, తిరుణాల ఉత్సవ కమిటి, ఆలయ కమిటి చైర్మెన్‌గా తరిగోపుల గ్రామానికి చెందిన మందటి నారాయణ రెడ్డి, కమిటి సభ్యులుగా వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి, పద్మావతమ్మ, పరమేశ్వర్లు, వెంకటేశ్వరమ్మ, దాసరి సుబ్బన్నలను నంద్యాల పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, ఎమ్మెల్యే జయసూర్యలు నియమించారు. వారికి ఆలయ ఈఓ వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే జయసూర్యకు ఈఓ, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ లక్ష్మీరంగనాధ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య, నూతనంగా ఎన్నికైన చైర్మెన్, కమిటి సభ్యులను ఆలయ అర్చకులు దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే జయసూర్య విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తర్తూరు రంగనాధ స్వామి ఉత్సవ కమిటి చైర్మెన్‌గా ఎన్నికైన నారాయణ రెడ్డి పార్టీ కోసం 40 సంవత్సరాలు కష్టపడిన వ్యక్తి, రైతు కుటుంబానికి చెందినవాడు, అందరిని కలుపుకునే వ్యక్తి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, దేవాదాయ శాఖ మంత్రి నారాయణ రెడ్డి కమిటి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. శ్రీ రంగనాధ స్వామి



నూతన కార్యవర్గంతో ఎమ్మెల్యే

బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. తర్తూరు తిరుణాల అంటే రైతుల తిరుణాలగా పేరుందని అన్నారు. కన్నుల పండుగగా జాతర నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ సుబ్రమణ్యం, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ డైరెక్టర్, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, డిసి కమిటి చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, దొరబాబు రెడ్డి, రమణా రెడ్డి, హనుమంతు రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు నాయుడు, మద్దూరు సుధాకర్, రవికుమార్ యాదవ్, కౌన్సిలర్లు ముల్లా జాకీర్, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటరమణా రెడ్డి, సర్పంచులు లక్ష్మీదేవమ్మ, మాధవరం ప్రకాశం, టీడీపీ నాయకులు వీరారెడ్డి, లక్ష్మన్న గౌడు, దేవసహాయం, మాజీ ఎంపీటీసీ నాగి రెడ్డి, తమ్మడపల్లె విక్టర్, రసూల్, ఉస్మాన్, కృష్ణా రెడ్డి, వెంకటరమణ నాయుడు, లాయర్ సత్యనారాయణ, అశోక్ రెడ్డి, శేఖర్ గౌడు, శ్రీనివాస్ గౌడు, కృష్ణయ్య యాదవ్, జనార్ధన్ నాయుడు, గోవిందు రెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, చంద్రేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం కష్టపడుతాం

- నమ్మకాన్ని వమ్ముచేసుకోము
- ఎమ్మెల్యే బాలనాగరెడ్డి వెంటే ఉంటాం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఉపాధ్యక్షులు దొడ్డి నర్సన్న

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి మండల వైకాపా పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామని ఎమ్మెల్యే బాలనాగరెడ్డి వెంటే ఉంటామని కోసిగి మండల వైకాపా ఉపాధ్యక్షుడు దొడ్డి నర్సన్న, ప్రధాన కార్యదర్శి కాల్వ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బాలనాగరెడ్డి కోసిగి మండల కమిటీ సభ్యులు కలిసి బాలనాగరెడ్డికి, మురళీరెడ్డికి శాలువా కప్పి సన్మానం చేపట్టారు. వైకాపా పార్టీలో మండల స్థాయిలో తమను గుర్తించి మండల కమిటీలో సభ్యులుగా ఎనునకోవడం సంతోషకరమన్నారు. మాపై నమ్మకముంచిన ఎమ్మెల్యే బాలనాగరెడ్డికి నమ్మకస్తులుగా ఉంటూ ఆయనవెంట నడుస్తూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. మండల కార్యదర్శి అయిన సజ్జలగుడ్డం కురువ పురుషోత్తం ఎక్జిక్యూటివ్ మెంటర్లు చాకలి వేమారెడ్డి, ముగులదొడి రామిరెడ్డి, కోల్‌మాన్‌పేట హనుమంతు, మండల కార్యదర్శి బెలగల్ వీరన్నగౌడు, జుమ్మలదిన్నె తిమ్మారెడ్డి, మండల కార్యదర్శిగా పల్లెపాడు లంకారెడ్డి, అలాగే మండల ఉపాధ్యక్షులు ముకుంద కృష్ణ, కార్యదర్శులు బుల్లి నర్సింహులు, బండ్లగోవిందు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు పెద్దభూంపల్లి భీమయ్య, సుల్తాన్, ట్రెజెరర్ సునందరాజు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రెడాయ్ నూతన చైర్మన్‌గా గోరంట్ల రమణ



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** క్రెడాయ్ సంస్థ నూతన చైర్మన్‌గా గోరంట్ల రమణను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక కల్లూరు రోడ్డులోని క్రెడాయ్ భవన్‌లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలో క్రెడాయ్ కర్నూలు చాప్టర్ నూతన చైర్మన్‌గా గోరంట్ల రమణ,అధ్యక్షులుగా సురేష్‌రెడ్డి,కార్యదర్శిగా గోవర్ధన్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రముఖ ఆర్కెటిక్ట్ రంగనాథరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా గోరంట్ల రమణ మాట్లాడుతూ నిర్మాణరంగదారుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గతంలో అధ్యక్షులుగా ఉండి సంస్థకు కర్నూలు జిల్లా స్థాయి బలం పెంచిన సంస్థ సభ్యుల సహకారంతో ఎన్నో సాంఘీక కార్యక్రమాలు,ప్రాపర్టీ షోల ద్వార ప్రాచుర్యం కల్పించిన సంస్థకు సొంత కార్యాలయ ప్రాంగణం ఏర్పాటు చేయడంలో తాను ముఖ్యపాత్ర వహించానన్నారు. గతంలో స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా,విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా విశేష సేవలు అందించానన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్‌రెడ్డి గతంలో కార్యదర్శిగా, ఏపి క్రెడాయ్ ఉపాధ్యక్షులుగా సేవలందించారన్నారు. గోవర్ధన్‌రెడ్డి తొలిసారి కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న కర్నూలు నిర్మాణ రంగానికి నూతన కార్యవర్గం కొత్త ఊపును తీసుకొస్తారని సభ్యులు ఆశిస్తున్నారు.

## తెలుగు ప్రజల తేజస్సు పొట్టి శ్రీరాములు



పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రజల తేజస్సు పొట్టి శ్రీరాములు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంది సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణలర్పించిన వీరుడిగానే చాలామందికి తెలుసని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్ర అమోఘమని కొనియాడారు. నిరాహార దీక్షలో గాంధీని మించిపోయారని, కులరహిత సమాజం కోసం ఆయన పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,బిసి సెల్ జిల్లా నాయకుడు డివి సాంబశివుడు, నాయకులు ఖాజాహుసేన్, ప్రమీళ, లాజరస్,జోసఫ్ నోయల్,నాగన్న,నరసింహులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు జరుపుకున్నారు. మొదటగా అడిషనల్ ఎస్పీ హుస్సేన్‌పీరా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆశయాలు,సేవలను ప్రతిఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు,ఆర్‌ఐలు,ఆర్‌ఎస్‌ఐలు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలకు బియ్యం వితరణ



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల మండలం పోలూరు గ్రామ రైతుల సహకారంతో జీవన జ్యోతి అంధుల పాఠశాలకు ఆదివారం రోటరీ మిడ్ టౌన్ సంస్థ 10 బస్తాల బియ్యం, రెండు బస్తాల కందిబేడలు, ఆయిల్ క్యాన్స్ అందించారు. రోటరీ మిడ్ టౌన్ అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సభ్యుల సహాయ, సహకారాలతో నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అంధుల పాఠశాల నిర్వాహకులు వలి రోటరీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రోటరీ మిడ్ టౌన్ సభ్యులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్ర సాధన కోసం అసువులుబాసిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న ఇవ్వాలని అమరజీవి పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని పాతనగరంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతిలో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగానికి ప్రతీకగా 58అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి రాజధానిగా కర్నూలు నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విఠల్ శెట్టి,కోశాధికారి మురళీకృష్ణ, వాసవి సేవాదళ్ అధ్యక్షులు కిషోర్,కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరం

- తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మంత్రాలయంకు చెందిన చంద్రశేఖర్‌రావుకు రూ. 1,70,952ల చెక్కును అందజేశారు. మండల కన్వీనర్ పన్నాగ వెంకటేశప్ప స్వామి, క్లస్టర్ ఇంచార్జీ యల్లారెడ్డి, బీసీసెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బీసీసెల్ జిల్లా కార్యదర్శి వట్టేప్ప గారి నరసింహులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలోనే టమోటా జ్యూస్‌కు నిధులు మంజూరు - మాజీ ఎమ్మెల్యే

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించి ఆమోదం తెలిపిన ఘనత మాజీ సీఎం జగన్ రెడ్డి దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ పేర్కొన్నారు. ఆదివారం పత్తికొండ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, జి.ఓలు, స్థలం మార్చి ఫ్యాక్టరీ ఏర్పాటుకు భూమి పూజ చేస్తే తామే చేసినట్టుగా ప్రగల్భాలు పలికితే నమ్మే పరిస్థితిలో రైతులు, ప్రాంత ప్రజలు లేరని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీలో అవకాశం వస్తే మన ఎమ్మెల్యే సమస్యలపై ప్రస్తావించకుండా అనవసర విషయాలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఏద్దేవా చేశారు. టమోటా ఫ్యాక్టరీతోపాటు ఈ ప్రాంత రైతులు ఎక్కువగా పండించే ఉల్లి ప్రాసెసింగ్ ప్లాంట్ కూడ ఏర్పాటు చేసేందుకు, సమస్యలను పరిష్కరించే దిశగా మాట్లాడకుండా అవగాహన రాహిత్యంతో వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అభివృద్ధి పైన దృష్టి పెట్టి ముందుకు పోతే తాము సహకరించేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాసు, మండల కన్వీనర్ కారం నాగరాజు, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, సర్పంచులు చక్రాల శ్రీరాములు, నాగరాజు, గాంధీరెడ్డి, కేశవరెడ్డి, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం


పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఆయన ఆశయ సాధనకు అందరం ఐక్యంగా కృషి చేద్దామని టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సంజీవనగర్ గేట్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు ప్రజలు ఆత్మగౌరవంతో బ్రతకాలంటే ప్రత్యేక రాష్ట్రం అవసరమని భావించిన ఆయన 58 రోజుల వాటు ఆమరణ సరాహార దక్ష చ శారని అన్నారు. ఆయన ఆత్మబలిదానంతోనే రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆనాడు దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశం కల్పించాలని పోరాడిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఆయన జీవించే ఉంటారని అన్నారు. అమరజీవి పోరాటం, ప్రాణార్పణం గురించి భవిష్యత్తు తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆయన ఆశయాలు నేటి యువతకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** సి.యం.రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నన్నూరు గ్రామానికి చెందిన షేక్ హలీమ అనారోగ్యంతో బాధపడునందున్న ఆవిషయాన్ని స్థానిక నాయకుల సహాకారంతో గత నెలలో సి.యం పోర్టల్ నిధి ద్వారా దరఖాస్తు చేసుకోగ ఆదివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా 1,40,568 రూ. చెక్కు ను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా చెక్కు అందుకున్న షేక్ హలీమ మాట్లాడుతూ సి.యం.నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నన్నూరు గ్రామ టీడీపీ నాయకులు శ్రీ విశ్వేశ్వర రెడ్డి ,తలారి విజేయుడు , పట్టేల మోహన్ , మాజీ కోఆప్షన్ సభ్యులు షంషుద్దీన్ , పార్టీ నాయకులు శ్రీపతి బుజ్జప్ప , మైనారిటీ నాయకులు హుస్సేన్ సర్కార్ ,రాం భూపాల్ రెడ్డి, లబ్ధి పొందిన హలీమ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు




# భారత్ స్కాట్ అండ్ గైడ్స్‌తో.. ఉత్తమ సమాజ నిర్మాణం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** బాలబాలికల్లో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందిచడం, వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దటమే ధ్యేయంగా భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని నంద్యాల జిల్లా విద్యాధికారి పి జనార్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం నుంచి ఆదివారం వరకు ఐదు రోజుల పాటు పీయమ్ శ్రీ ఫేజ్ – 1 పాఠశాలలకు సంబంధించి భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ కు చెందిన ప్యాట్రోల్ లీడర్స్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని పాణ్యంలోని విజయానికేతన్ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ముగింపు సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి పి జనార్ధన్ రెడ్డి, ఎమ్ ఐ ఎస్ ప్లానింగ్ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, ఏఎస్ ఓసి లియో ఆంటోని పాల్గొన్నారు. పి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి శిక్షణ పొంది ఉత్తమ సమాజనిర్మాణానికి కృషిచేయాలన్నారు. లియో ఆంటోని మాట్లాడుతు ఈ శిక్షణా కార్యక్రమంలో నంద్యాల జిల్లాకు చెందిన 28 పీయమ్ శ్రీ ఫేజ్ – 1 పాఠశాలలకు చెందిన 224 మంది స్కాట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. బిపి సిక్స్ ఎక్సర్సైజులు, వివిధ రకాల నాట్స్ , ప్రథమ చికిత్స చేయటం గురించి, హంట్ తయారి, కంపాస్ వంటి పలు అంశాలపై ఈ క్యాంపులో శిక్షన ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఏఎమ్ ఓ లలిత, స్కాట్ మాష్టర్స్ రమేష్ నాయక్ , డా.నీలం వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు,బాలాజీ , గైడ్ కెప్టెన్స్ వత్సల, షెహనాజ్ , ఊర్మిల, ఫర్జాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న వైసిపి నాయకులు

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు పట్టణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక పిలుపుమేరకు.. బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణ త్యాగం చేసిన గొప్ప మహనీయుడు పొట్టి శ్రీరాములని అన్నారు. ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మా ర్పణం చేసిన అమరజీవి దృఢ సంకల్పం, త్యాగనిరతి ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షిరెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, కదిరికోట సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**'కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో:** పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూరు **నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.** ఖాసీం వలి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అమరజీవి ఆశయ సాధన కోసం పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని నీటి ట్యాంక్ దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయంతి సందర్భంగా పాతబస్టాండ్ నందు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆర్యవైశ్యులు సముద్రాల శ్రీరాములు, సముద్రాల సురేష్‌బాబు, ఒంగోలు సాయిప్రసాద్, ఏ.కృష్ణకిరణ్, వేముల శేషు, చాటకొండ కార్తీక్, చాటకొండ సత్యనారాయణ, చాటకొండ ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు, చిన్ని శ్రీనివాసులు, చిన్ని సుధాకర్, పి.శ్రీకాంత్, కే.రాజు, టి.సురేష్, అమ్మవారిశాల శీను, ఎం.శ్రీధర్, ఎం.రాజేష్, అత్తులూరి రాఘవేంద్ర, కిషోర్, వి.సంతోష్, ఆర్విటి నాగరాజు, సురా మురళీకృష్ణ, కంబగిరిస్వామి సన్నిధి జ్ఞానేశ్వర్‌లు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని స్థానిక జర్నలిస్టు కాలనీకి ఎదురుగా వెలసిన శ్రీ అభయాంజనేయస్వామి సన్నిదానము నందు జంగమ మహేశ్వర సంఘం మండల ఇంచార్జ్ ఛాముండేశ్వరి, హనుమాన్ ఆలయ నిర్వహకులు రామాంజనేయులు, సంఘం నాయకుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. అనంతరం ప్రారంభోత్సవంలో భాగంగా ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లికార్జునయ్య, దుగ్గి నాగేశ్వరయ్య, లక్ష్మిదేవి, బుజ్జక్క తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు

## మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరనాయక్


మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్‌నాయక్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఈనెల 17వ తేది(నేటి నుండి) నుండి ప్రారంభం కాబోతున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వరనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాపిలి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఐదు పరీక్ష కేంద్రాలలో మొత్తం 752 మంది రెగ్యులర్ విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. పది పరీక్షలను నిష్పక్షపాతంగా, ఎటువంటి కాపింగ్‌కు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పరీక్షలు వ్రాసేందుకు పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థినీ, విద్యార్థుల కొరకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టు పక్కల 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎటువంటి అంతరాయం కలిగించకుండా విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

**పరీక్ష కేంద్రాలలో పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థుల సంఖ్య :** ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాల -190 మంది విద్యార్థులు,ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాల-197 మంది విద్యార్థులు, పోతుదొడ్డి పరీక్ష కేంద్రం - 68 మంది విద్యార్థులు,రాచర్ల పరీక్ష కేంద్రం- 86 మంది విద్యార్థులు,జలదుర్గం పరీక్ష కేంద్రం- 210 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. పరీక్షల నిర్వహణకు సంబందించి పరీక్ష కేంద్రాల వద్ద అధికారుల పర్యవేక్షణ ఏర్పాటు చేశామని, విద్యార్థులు పరీక్ష సమయం లోపే పరీక్ష కేంద్రాల్లో హాజరు కావాలని, పరీక్షల నియమనిబందనలను పాటించాలని విద్యాశాఖాధికారి వెంకటేశ్వరనాయక్ తెలిపారు.

# నేడు మార్కెట్ వేలం పాటలు : ఈఓ శివశంకర్‌గౌడ్



**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్యాపిలి గ్రామ పంచాయితీ కార్యాలయం నందు 17వ తేది సోమవారం మార్కెట్ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయితీ ఈఓ శివశంకర్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారపుసంత, దిన కూరగాయల మార్కెట్, బస్టాండ్, మాంసపు మార్కెట్(జంతువధశాల)లకు వేలం పాటలను నిర్వహిస్తున్నామని, వేలంలో పాల్గొనే వారు సోమవారం ఉదయం 10:00 గంటలకు ప్యాపిలి గ్రామ పంచాయితీ కార్యాలయానికి చేరుకోవాలన్నారు.

# ఆస్పరి పెద్ద బావిలో గుర్తు తెలియని శవం లభ్యం


బావిలో నుంచి బయటకు తీసిన శవం

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండల కేంద్రంలో ఉన్న పెద్ద బావిలో గుర్తు తెలియని శవం లభ్యమైందని స్థానికులు తెలి పారు. ఆదివారం స్థానికులు పోలీసులకు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సిఐ మస్తాన్ వలి ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. బావి చుట్టు ప్రక్కల ఆనవాళ్ల కోసం వెతుకుతున్నారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పొట్టి శ్రీరాములుకు భారతరత్న వచ్చేందుకు కృషి చేస్తా

(మొదటిపేజి తరువాయి..)

**తెలుగు వారి ఆత్మగౌరవం పొట్టి శ్రీరాములు : కలెక్టర్ రంజిత్‌భాషా**

తెలుగు వారి ఆత్మగౌరవం అమరజీవి పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాషా అన్నారు. పొట్టి శ్రీరాములు చిన్నతనంలోనే ఉద్యోగాన్ని సంపాదించినా ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మహాత్మ గాంధీని స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సేవకే అంకితమయ్యారన్నారు. గాంధీ పిలుపుమేరకు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మూడుసార్లు జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, మున్సిపల్ కమీషనర్ రవీంద్రబాబు,బిసి వెల్ఫేర్ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు.

**అమరజీవి త్యాగం చిరస్మరణీయం : కమీషనర్ రవీంద్రబాబు**

ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు అన్నారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కమీషనర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేయడం వల్లే 1956 నవంబరు 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్న రాముడు,టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి,ఎంఈ సత్యనారాయణ, సూపరింటెండెంట్లు సుబ్బన్న,రామక్రిష్ణ, వాజిద్,సిబ్బంది రవి,మునిస్వామి,వలి కుమార్,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

**పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం : బత్తుల లక్ష్మీకాంతయ్య**

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దామని అఖిల భారత బిసి రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీకాంతయ్య అన్నారు. ఆదివారం కర్నూలు శశికాంత్ ప్లాజాలో బిసి రిజర్వేషన్ల పోరాట సమితి కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత బిసి రిజర్వేషన్ల పోరాట సమితి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు చంద్రకళభాయ్, ప్రముఖ బిసి నాయకులు శివశంకర్,చంద్రశేఖర్ యాదవ్,వీరభద్ర, అశోక్, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది అని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సంజీవనగర్ గేట్ వద్దనున్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తాగ్య ఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. అమరజీవి త్యాగానికి ప్రతీకగా తెలుగువారికి ఒక రూపం వచ్చే



ఆంధ్రప్రదేశ్‌గా ఆవిర్భభించి భాషా ప్రయుక్త రాష్ట్రంగా నిలిచిందన్నారు. గుర్తింపు లేని జాతికి గురు బోధకుడిగా కనిపించి ప్రాణాలు సైతం అర్పించి జాతినిక ఏకం చేసిన త్యాగశీలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన త్యాగాన్ని గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, ఆర్యవైశ్య సేవా కేంద్రం, వాసవి మహిళా మండలి, వాసవి యూత్ క్లబ్, వాసవి యువసేన, అవోపా, వాసవి సేవాదళ్, వాసవి దీక్షా మండలి, నంద్యాల మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి, నూనెపల్లె ఆర్యవైశ్య సంఘం, నంద్యాల జిల్లా పొట్టి శ్రీరాములు పవిత్ర స్మూతీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి మహోత్సవాలకు బి.సి సోదరులకు ఆహ్వానం



**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మండల పరిధిలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం చౌడేశ్వరీదేవి జ్యోతి మహోత్సవాలకు బనగానపల్లె పట్టణంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి దంపతులు, బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డిలకు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ , మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు వారిని ఆహ్వానించారు. చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు అమ్మవారి రాయబారాది జ్యోతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కామేశ్వరమ్మ ఆదివారంనాడు బి.సి జనార్థన్ రెడ్డి కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ అమ్మవారి జ్యోతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉగాది ఉత్సవాలకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వస్తారని వారు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆలయంలో చలువ పందిళ్లు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయాలని వారు సూచించారు.

# పొట్టిశ్రీరాములు 124వ జయంతి వేడుకలు




**బనగానపల్లెరూరల్,న్యూస్ః** అమరజీవి పొట్టిశ్రీరాములు 124వ జయంతి వేడుకలను బనగానపల్లె గ్రంథాలయ శాఖ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశ్రాంత ఉపాధ్యాయులు ఎం. శ్రీరాములు మాట్లాడుతూ ఆంధ్రులు ఉన్నంత కాలం పొట్టిశ్రీరాములు చిరస్మరణీయులని ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన ఆయన ధృఢ సంకల్పం ఇప్పటికీ స్ఫూర్తి దాయకమని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయశాఖ అధికారి జలాల్ బషీర్ అహ్మద్, పాఠకులు, ఎగ్బాల్ అహ్మద్, యాగంటయ్య, ఎబిఎస్ రామగోవిందయ్య, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లు నిర్వహిస్తే.... చట్టపరమైన చర్యలు – సిఐ రాము

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** చట్టవిరుద్దంగా ఎవరైన బెల్టుషాపులు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన మైన చర్యలు తప్పవని సిఐ రాము హెచ్చరించారు. ఆదివారం ఎస్పి, డిఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని ఏకలవ్యనగర్, ఎబిఎం పాలెం తదితర ప్రాంతాల్లో బెల్టుషాపులపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. ఎబిఎం పాలెంకు చెందిన పీట్ల శ్రీదేవి వద్ద 12 క్వాటర్ సీసాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే వడ్డె శివలక్ష్మి వద్ద 5 మద్యం సీసాలు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. బెల్టుషాపు నిర్వహించడం చట్టవిరుద్ధమని బెల్టునిర్వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.




# మృతుని కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండలం హెచ్ కైరవాడి గ్రామ రెవెన్యూ సహాయకుడు చిన్నరాముడు (58) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈవిషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది రామకృష్ణ, సర్వేయర్ వెంకటేష్ లు మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కారాలకు ప్రభుత్వం తరుపున



రూ.25వేలు అందజేశారు. అలాగే రెవెన్యూ సహాయకుల మండల నాయకులు రూ.5వేలు అందజేశారు. సంఘం నాయకులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రంగన్న, రామాంజినేయులు, నబిసాబ్, దస్తగిరి, తిరుమలేష్ ఐరన్బండ బడేసాబ్, చిన్ననేలటూరు దాసన్న పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవాలయం ప్రక్కన ఉన్న వైన్‌షాపు తొలగింపు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణం కొత్త బస్టాండు రోడ్డు సుంకలమ్మ దేవాలయం ప్రక్కన కొత్తగా ఏర్పాటు చేసిన న్యూ దీప్తి వైన్ షాపును తొలగించాలని జిల్లా కలెక్టర్, ఆదోని సబ్ కలెక్టర్, ఎక్సైజ్ సిఐలకు ప్రజలతో సేకరించిన సంతకాల అర్జీలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్, నాయకులు వెంకటేష్, మోహన్‌లు మాట్లాడుతూ, వైన్ షాపు దేవాలయం, మసీదు, స్కూలు దగ్గర ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు, భక్తులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వైన్ షాపును జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎక్సైజ్ సిఐ ఆధ్వర్యంలో తొలగించి మార్పు చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎక్సైజ్ సిఐలకు డివైఎఫ్ఐ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్థన్ రెడ్డి అన్నారు. ఆదివారంనాడు బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో వారు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గం నుండే కాక నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు




వారి సమస్యల పరిష్కారం కోసం మంత్రి బి.సికి వినతీపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నామని అన్నారు. వచ్చిన అర్జీలలో కొన్నింటికి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వార ఆదేశాలు జారీ చేశారు. అర్జీలన్నింటిని ఆయా శాఖల అధికారులకు పంపించి వారి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి బి.సి తెలిపారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి నంద్యాల జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు బింగుమళ్ల శ్యామ్‌సుందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మల్లిపెద్ది నాగరాజు, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన



సంఘం అధ్యక్షులు బొగ్గరపు ధనుంజయలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.

# గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకే : ఆత్మకూరు డిఎస్పి




**మిడుతూరు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే గ్రామాలలోఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డీఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. మండల కేంద్రమైన నాగులుటిగ్రామంలో ఆదివారం రాత్రి అధికారులతో కలసి ఫ్యాక్షన్ గ్రామ సభ నిర్వహించాడు . ఈ సందర్భంగా ప్రజలతో జరిగిన సమావేశంలోవారి సమస్యలను తెలుసుకున్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలు, చెడు వ్యసనాలతో ఉన్న వ్యక్తుల సమాచారం తెలుసుకున్నారు. సమాజంలో సైబర్ నేరాలు జరిగే తీరును వివరించిన డీఎస్పీ, ప్రజలు వాటిబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. రోడ్డు ప్రమాదాలబారిన పడకుండా పాటించాల్సిన నిబంధనలు, ప్రయాణ సమయంలో హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. మహిళలు, చిన్నారులకు పోలీస్ రక్షణగా ఉంటుందని, ఎవరైన వారిపట్ల అసభ్యంగా ప్రవర్తించినా, వేధించినా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని డీఎస్పీ హెచ్చరించారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని సిఐ సుబ్రహ్మణ్యం కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఓబులేష్ టిడిపి నాయకులు సంపంగి రవీంద్రబాబు రమణారెడ్డి బాబు సాహెబ్ , మాజిసహకార సొసైటీ చైర్మన్ నాగ తులసి రెడ్డి తదితరులు గ్రామ సభలో పాల్గొన్నారు

సూర్య



# ఎన్.టి.ఆర్ సుజల స్రవంతి ప్లాంటును ప్రారంభించిన మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి



- కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు పూర్వ వైభవం
- ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు నిర్మిస్తున్నాం
- మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం
- వేసవిలో త్రాగునీటి కోసం ఏ ఒక్క గ్రామంలో కూడా ప్రజలు ఇబ్బంది పడకూడదు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయితీలకు తిరిగి పూర్వ వైభవం తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. కస్తూరిబా పాఠశాల సమీపంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంట్ పథకాన్ని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా మూతపడిన ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి మదర్ ప్లాంట్‌కు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి రూ. 4లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా వాటర్ ట్యాంకర్‌తో కూడిన ట్రాక్టర్‌ను నడపడం జరిగింది. కొలిమిగుండ్లకు విచ్చేసిన బి.సి జనార్ధన్ రెడ్డికి స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి పథకం మదర్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. 2018లో కొలిమిగుండ్ల చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు మినరల్ వాటర్ అందించడమే లక్ష్యంగా రూ. 3.79 కోట్లతో నేను ఎమ్మెల్యేగా ఉండి ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 2019 నాటికి ఈ పథకాన్ని పూర్తి చేసినప్పటికీ ఎన్నికలు రావడంతో ఈ పథకం మేము ప్రారంభించలేకపోయాం ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి, అసర్ధ ఎమ్మెల్యే కారణంగా రూ. 4కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన ఈ పథకం ఐదేళ్లపాటు నిరుపయోగంగా మారింది. దీంతో మళ్లీ తిరిగి ఈ పథకం ప్రాణం పోయడం జరిగింది. ఈ పథకం ద్వార మండలంలోని 26 గ్రామాలకు 6 ట్రాక్టర్ల ద్వార ట్యాంకర్లతో మంచినీటిని అందించడం జరుగుతంది. మదర్ ప్లాంట్ ద్వార ఆయా గ్రామాల్లో అవసరమైన మేరకు త్రాగునీటిని అందే జేయనున్నామని తెలిపారు.

**- పాడైపోయిన వాటర్ ట్యాంకులకు తిరిగి మరమ్మత్తులు చేపడతాం**

కొలిమిగుండ్ల మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో మంచి నీటిని నిలువ చేసే ట్యాంకులు ఏర్పాటు చేసినప్పటికీ అవి పాడైపోవడంతో వృధాగా మారాయి. వీటిని మరమ్మత్తులు చేసేందుకు రూ. 5లక్షల వరకు ఖర్చు అవుతుందని స్థానిక ఎంపిడిఒ తన దృష్టికి తీసుకురాగా 15 రోజుల్లో వాటిని తిరిగి పునరుద్ధరించే ప్రయత్నం చేస్తామన్నారు.

**- కూటమి ప్రభుత్వంలో పంచాయితీలకు పూర్వ వైభవం**

గత ప్రభుత్వంలో నిర్వీర్యం అయిపోయిన గ్రామ పంచాయితీలకు నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాన్ ఆధ్వర్యంలో మళ్లీ పూర్వవైభవం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చేసినా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అభివృద్ధి - సంక్షేమం రెండు సమానంగా తీసుకెళ్తున్నామన్నారు.

**- ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు నిర్మిస్తున్నాం**

నేడు ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు వేస్తున్నామని గతంలో కనీసం 100 మీటర్ల రోడ్లు కూడా వేసిన పరిస్థితి లేదన్నారు. నేడు ప్రతి గ్రామంలో రూ. 15-40 లక్షలతో రోడ్లు వేస్తున్నామన్నారు. కొలిమిగుండ్ల పట్టణం చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

**- మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం**

రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని త్వరలో రేషన్ కార్డులపై విచారణ అనంతరం కొత్త కార్డులు ఇస్తామన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం మే నెలలో అందజేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి తెలిపారన్నారు. జూన్‌లో రైతులకు అన్నదాత సుఖీభవ అందిస్తామన్నారు.



**- మోదీ, బాబు, పవన్ త్రయంతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మోదీ, బాబు, పవన్ త్రయంతోనే సాధ్యమని విశ్వసించిన ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయితీలు అభివృద్ధి బాట పట్టాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ప్రజలు నమ్మి 164 సీట్లతో ఆశీర్వదించారన్నారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వర రెడ్డి, వి.ఆర్. లక్ష్మి రెడ్డి, అందె రాము, పులిప్రకాష్ రెడ్డి, పెట్నికోట హుసేన్ రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, కొప్పుల శివ, అంకిరెడ్డిపల్లె జయ, నిమ్మకాయల దస్తగిరి, కొన్నపల్లి విజయభాస్కర్ రెడ్డి, మదనంతపురం ప్రసాద్, అధికారులు ఆర్.డబ్ల్యు.ఎస్ ఎ.ఈ కరిముల్లా, ఐసిడిఎస్ పద్మావతి, ఎంపిడిఒ ప్రసాద్, పోలీసు సిబ్బంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

**- ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్**



**పత్తికొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఎమ్మెల్యే శ్యాం కుమార్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని నాలుగు స్తంభాల కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 41రోజులు అమర నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శమన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య పెద్దలు, డాక్టర్ సుబ్రమణ్యం, ఆర్యవైశ్య సంఘం నాయకులు చెక్క గోపాల్, న్యాయవాది సురేష్ కుమార్, మధు, న్యాయవాది, సురేష్ కుమార్, మధు, న్యాయవాది సత్య నారాయణ గుప్తా తెలుగుదేశం పార్టీ నాయకులు రామానాయుడు, హోటల్ శ్రీనివాసులు, మీరా హుసేన్, తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫామ్‌తో పరీక్షలకు రావొద్దు : డిఈఓ



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు రాసే ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ పాఠశాలకు చెందిన యూనిఫాం వేసుకుని పరీక్షలకు హాజరు కాకూడదని జిల్లా విద్యా శాఖ అధికారి శ్యామూల్ పాల్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆదేశాలను అతిక్రమించిన విద్యార్థులను యూనిఫామ్‌తో పరీక్షలకు పంపితే ఆ పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సివిల్ డ్రెస్‌లో పరీక్షలకు హాజరు కావాలని అన్నారు.

# గర్భధారణలో వచ్చే సమస్యలపై దృష్టి పెట్టాలి

- కామెర్లు,గుండె సమస్యలు,హైబీపీ ఇలా ఎన్నో ముప్పులు
- వైద్యులు తక్షణం గుర్తించి సరైన వైద్యం చేయాలి
- ఫాగ్సి,కిమ్స్ కడల్స్ సదస్సులో వైద్య నిపుణులు



అవగాహన సదస్సులో పాల్గొన్న వైద్య నిపుణులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గర్భం దాల్చినప్పుడు మహిళలకు అనేక సమస్యలు వస్తాయని, వాటిని ఎప్పటికప్పుడు వైద్యులు గమనిస్తూ తగిన చికిత్సలు అందించాలని అప్పుడే తల్లీబిడ్డలు పూర్తి క్షేమంగా ఉంటారని వైద్య నిపుణులు చెప్పారు. కర్నూలు కిమ్స్ కడల్స్ ఆసుపత్రి, ఫెడరేషన్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా(ఫాగ్సి) ఆధ్వర్యంలో కిమ్స్ కడల్స్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాయలసీమలోని వైద్యులకు కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్(సీఎంఈ) సదస్సు నిర్వహించారు. ఇందులో ప్రధానంగా గర్భిణులకు వచ్చే పచ్చకామెర్లు,గుండె సమస్యలు, హైబీపీ,మధుమేహం ఇతర సమస్యలు వాటిని గుర్తించి చికిత్స చేసే పద్ధతుల గురించి వివరంగా చర్చించారు. గర్భం దాల్చినప్పటి నుంచి తప్పనిసరిగా ప్రతి నెలా వైద్యుల వద్ద చూపించుకోవాలని అప్పుడు మధుమేహం,బీపీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లాంటివి తగిన కాల వ్యవధుల్లో చేయించుకోవాలని నిపుణులు సూచించారు. దానివల్ల తల్లీబిడ్డలకు ఎలాంటి సమస్యలున్నా వెంటనే తెలుస్తుందని అందుకు అనుగుణంగా తగిన చికిత్సలు చేయడం, ఇతర చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలకు చెందన సుమారు 200మంది వరకు గైనకాలజిస్టులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కెపి శిల్ప, కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ కె నవీన్,కన్సల్టెంట్ గైనకాలజిస్ట్,లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వై కుసుమ, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సందీప్ కుమార్,కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ కె లక్ష్మి ప్రసన్న, ఫాగ్సి-2025ప్రెసిడెంట్ డాక్టర్ సునీత తందూల్వాద్కర్,కర్నూలు ఓబీజీ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ వెంకటరమణ,కార్యదర్శి డాక్టర్ వి రాధాలక్ష్మి, గర్భస్థ శిశు సమస్యల నిపుణురాలు డాక్టర్ కె నివేదిత, కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎ సుధారాణి,కన్సల్టెంట్ సర్జికల్‌గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎస్‌జె జానకిరామ్,కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ హెచ్‌ఎ నవీద్, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ ఎన్ భారతి,కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ మహమ్మద్ ఫారూక్ తదితరులు పాల్గొన్నారు. తల్లీబిడ్డలకు వచ్చే అన్ని రకాల సమస్యలపై సదస్సుకు హాజరైన వైద్యులకు అవగాహన కల్పించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వైద్యులు ఎప్పటికప్పుడు ఇలాంటి సదస్సులకు హాజరవడం ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవాలని సూచించారు.

# నగరపాలక ఆస్తి,నీటి పన్నులు రూ.61.22కోట్లు వసూలు

**- నగరపాలక మేనేజర్ యన్ చిన్నరాముడు వెల్లడి**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నగరపాలక ఆస్తి,నీటి పన్నులను రూ.61.22కోట్లు వసూలు అయినట్లు నగరపాలక కార్యాలయ మేనేజర్ యన్ చిన్నరాముడు అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక ప్రధాన ఆదాయ వనరైన పన్నుల వసూళ్లు నగరంలో విస్తృతంగా సాగుతోందని సెలవు దినమైన ఆదివారం రోజు సైతం రెవెన్యూ, సచివాలయ సిబ్బంది స్పెషల్ డ్రైవ్ చేపట్టారని వివరించారు. 2024-25ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.55.96కోట్ల ఆస్తి పన్నులు, రూ.5.26కోట్ల తాగునీటి చార్జీలను వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరులోగా 100 శాతం పన్నులను వసూలు చేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. సూపరింటెండెంట్లు రామక్రిష్ణ,సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

